కథ

# వృత్తి+వృత్తి

నాలో మార్పు కు కార mైన డియర్ పేపా,

నువ్వు ఆలోచి చి వ్రాసిన లెటర్ నాలో చాలా చాలా...మార్పు తెచ్చి దని సంతోషంతో వ్రాస్తున్న లెటర్ ఇది. మొదటిసార గా ఆత్మవిమర్శ చేసుకుని నేను ఏమిటో అర్థం అయ్యే చేసావు. నేను ఇంత కాలం ఎంత కళ్ళు మూసుకుపో యి ప్రవర్తించానో ల్చుకుంటే చాలా సిగ్గుగా అన్పిస్తు ంది. నా పాతిక సంవత్సరాల వయసులో నీ మాటకి మొదటిసారిగా విలువ ఇచ్చి కొత్త గీతగా మారాలి అ నుకుంటున్నాను.

నువ్వు వ్రాసినట్లుగానే నాది రిజర్వ్‌డ్ టైప్ కాదు. అహంకారానికి నేను పెట్టుకున్న పేరు రిజర్వ్‌డ్ టైప్ ని అర్థం అయ్యింది. నా అందగత్తెననే అహంకారం చిన్నప్పటినుంచీ ఉం . అది పెద్దయ్యే కొద్దీ నాతో పాటే పెరి ంది. ఆ అహంకారంతోనే పద్మనూ, అన్న య్యను చులకనగా చూసేదాన్ని. మొదట్లో పాపం అమ్మ నచ్చచెప్పడానికి ప్రయత్నం చేసేది. అట్లా చెప్పే కొద్దీ నాలో మొండిత ం పెరిగింది కానీ తరగలేదు. నా మొండిత నంతో విసిగిపోయిన అమ్మ హనం కోల్పోయి నా మానాన నన్ను వ లేసింది. నిజంగా నేను చదివిన పుస్తకాలు నాలో మార్పు తేలేదు. అది పుస్తకాల తప్పుకాదు. చదివిన మంచి విషయాలను వంట బట్టించుకోని 'నా త ' అని అర్థం అవుతుంది. అలాంటి మంచి ఫ్రెండ్ ఉన్నందుకు చాలా గర్వప స్తున్నాను. నువ్వు చెప్పిన విషయాలు అమలులో పెట్టిన తరువాత విషయాల వ్రాస్తున్నాను.

మొదటగా వంటింటి ప్రవేశం చేసాను. అక్కడ మా తోటి కోడలు సుమ, అత్తయ్య గారు వంటతో కుస్తీ ప స్తున్నారు. ''అత్తయ్య గారూ నాకు వంట నేర్పించండి'' అన్నాను.

మా అత్తగారి మొహం చూడా లి. ఒక్కసారిగా వెయ్యి కాండిల్స్ వెలిగించినంత కాంతిగా వెలిగిపోయింది. మొహమంతా నవ్వు చేసుకుని ''అట్లాగే నేర్చుకుందువు. రామ్మా, గీతా'' అంటూ గట్టు శుభ్రం చేసి కూర్చోమన్నారు.

''ఈ రోజు సుమ, నేను ఎ ట్లా చేస్తామో చూడు. రేపటినుంచి నువ్వు కూడా మాతో కలిసి అన్నీ చేద్దువ గాని'' అన్నారు.

''అట్లాగే అత్తయ్య గారూ'' బుద్ధిగా గట్టు మీద కూర్చుని వాళ్ళు ఇద్దరూ చేసే ప్రతీ పనినీ గమనించాను. అ తా అయిన తరువాత అను కున్నాను.

''ఓస్ ఇంతేనా. వంట ఇంత లికే'' అన్పించింది.

కానీ తరువాతరోజు అప్పుడు వంటింటి రంగప్రవేశం చేసిన తరువాత తెల్సింది. ''వంటచెయ్యడం అ త తేలిక కాదు! అని మొదటగా ఏం చెయ్యాలో అర్థం కాలేదు. ఒక్కసారి వంటగది అంతా చూసి ''అక్కా మొదటగా ఏం చెయ్యాలి? ఈ రోజు కూరలు ఏమిటి?'' సుమను అడిగాను.

''ఈ రోజు కూరలు పప్పు పాలకూర, రసం, బెండకాయ వేపుడు, కొబ్బరి పచ్చడి, మొదటగా కంది పప్పు ఒక గ్లాసు కడిగి కుక్కర్‌లో పెట్టు. అత్తయ్యగారు బాల్కనీలో కూర ని కూరలు తరుగుతున్నారు. అవి తీసుకురా'' అంది.

అప్పుడు చూసాను. వంటగది అనుకుని చిన్న బాల్కనీ ఉంది. అక్కడ కత్తిపీట మీద కూర్చుని మా అత్తగారు కూరలు తరుగుతున్నారు. నన్ను చూడగానే మా అత్తగారు ''ఇదిగో అమ్మా గీతా, ఈ ముక్కలు అకు పప్పులో వెయ్యి. తరువాత రైస్ కుక్కర్‌లో రైస్ పెట్టి, తరువాత కొబ్బరి పచ్చడిని పోపు వేయించు'' వరుసగా చెప్పారు.

అన్నిటికీ తలూపి పప్పులో ఉల్లిపాయ, పచ్చిమిర్చి,-పాలకూరను వేసి మూతపెట్టి ''హమ్మయ్య. ఒక్కపని దిగ్విజయంగా చేసాను'' అనుకున్నాను.

పక్క స్టౌ వెలిగించి సుమ అందించిన మూకుడుపెట్టి తన గైడెన్స్‌తో కొబ్బరిపచ్చడికి పోపువేయించాను. ఇంతలో మా అత్తగారు బాల్కనీలో నుంచి పిలిచి చెప్పారు. ''ఆ పోపు చల్లారిన తరువాత మిక్సీ జార్‌లో వేసి ఆ మూకుట్లో బెండకాయ వేపుడికి పోపు వెయ్యి గీతా'' అన్నారు.

''అట్లాగే'' అన్నాను కానీ ఏం పోపు వెయ్యాలో అర్థం కాలేదు. పక్కన సుమ లేదు. నేను వంట చేస్తున్నానని కాబోలు గదులు తడిబట్టవెయ్యడానికి వెళ్ళింది. మళ్లీ అత్తయ్య గారినే అడిగాను. ''పోపు ఏం వెయ్యాలి'' అని. ఆవిడ నవ్వి చెప్పారు. అట్లాగే చేసాను.

అత్తయ్యగారు చెప్పినట్లుగా రసం కూడా పెట్టాను.

ఇంతలో మా అత్తగారు బాల్కనీలో కూరలు తరిగినచోట శుభ్రం చేసి వచ్చారు. ''బాక్సులు తియ్యమ్మా గీతా. సిరికి. పెద్దబాబుకి, చిన్నబాబుకి లంచ్‌బాక్స్ సర్దాలి'' అన్నారు.

మూడు బాక్సులు వరుసగా పెట్టారు. ''అన్నం కొంచెం చల్లారబెట్టవమ్మా'' అన్నారు. అప్పుడు గుర్తు వచ్చింది. రైస్ కుక్కర్‌లో రైస్ పెట్టలేదన్న విషయం. ''అయ్యో అత్తయ్య గారూ. రైస్ పెట్టడం మర్చిపోయాను'' భయం భయంగా అన్నాను.

ఆవిడ చాలా కూల్‌గా ''ఫరవాలేదులే అమ్మా. మొదటగా వంటగదిలోకి రావడం కదా. అలవాటు లేక కంగారులో మర్చిపోయి ఉంటావు''అంటూ ''సుమా, గీతకు పూర్తిగా అలవాటు అయ్యేంతవరకూ నువ్వు వెనకాల అన్నీ చూసుకో'' అని చెప్పి, ''ఈ రోజుకి సిరికి లంచ్‌బాక్స్‌లో ప్రొద్దుట మిగిలిన ఇడ్లీ పెట్టెయ్యి. పెద్దబాబు, చిన్నబాబుని క్యాంటీన్‌లో భోజనం చెయ్యమని చెప్పు'' అన్నారు. నాకు చాలా గిల్టీగా అన్పించింది. ''అయ్యో! మొదటిరోజు ఎవరికీ లంచ్‌లేకుండా చేసానేమిటి?'' అంటూ జుట్టు పీక్కుంటుంటే సుమ తన మొదటి వంట అనుభవాలు చెప్పి నవ్వించింది.

తరువాత సుమ గైడెన్స్‌తో వంటలో మెలకువలు, పద్ధతులు నేర్చుకున్నాను. తరువాతరోజు రాత్రి డైనింగ్‌టేబుల్ దగ్గర సుమ చెప్పింది. '' ఈ రోజు వంట గీత చేసింది. తిని అందరూ ఎట్లా ఉన్నాయో చెప్పండి''.

నిజం చెప్పాలంటే అది నేను స్వంతంగా చెయ్యలేదు. అయినా అందరూ ''చాలా బాగున్నాయి సుమా. గీత కూడా నీ మాదిరిగానే చేసింది'' అంటూ పొగుడుతూ తిన్నారు. మావారు నావైపు అర్థం అయ్యీ కానట్లుగా చూసి ''బాగుంది గీతా. నీకు వంట వచ్చా?'' అన్నారు.

ఎప్పుడూ పుస్తకాలు పట్టుకుని కూర్చుంటానని మధ్యమధ్యలో అనేవారు.

''అట్లా కిచెన్‌లోకి వెళ్ళి వదినకు, అమ్మకు హెల్ప్ చెయ్యి'' అని, అబ్బే గీత వేరు కదా.

ప్రస్తుతం నాలో మార్పు ఇంకా తనకు అర్థం కావడం లేదు.

''అదేమిటి గీతా? వంట వచ్చా అంటే ఏదో ఆలోచిస్తున్నావ్?'' నవ్వుతూ రెట్టించారు.

''అబ్బే ఏం లేదు. వంట ఇప్పుడే అత్తయ్య గారు, అక్క దగ్గర నేర్చుకుంటున్నాను'' చెప్పాను.

''ముక్కల పులుసు బాగుంది కానమ్మా, ఇంకొంచెం తీపి వేస్తే ఇంకా

బాగుంటుంది.'' మా బావ ారు అన్నారు.

ఆ ఇంట్లో అందరి సం ్కారం మొదటి సారిగా గమనించాను. ఏం ్నా బాగోలేక పోయినా చేసినవాళ్ళను నొప్పించరు. ''బాగోలేదు'' అని చెప కుండా సున్నితంగా ''ఇది ఇట్లా ఉంటే ఇంకా బాగుంటుంది'' అని తప్పుని స దిద్దుకునే అవకాశం ఇస్తారు.

సరే, దీపా నావంటింటి ప్రవేశం , వంట కార్యక్రమం అంతాబాగా చేస్తున్నాను. నువ్వు చెప్పిన మొదటిసల ా నాలో గృహిణిని మేల్కొలిపింది.

దీపా, నీ రెండో సలహా ంట్లో అందరికీ చిన్నచిన్న గిఫ్ట్‌లు ఇవ్వమని చెప్పావు కదా. సమయం కోసం చూసాను. దసరా వచ్చింది కదా. మంచి అవకాశం దొ కింది. సుధాకర్‌తో అన్నాను, ''ఇంట్లో అ దరికీ చిన్నచిన్న గిఫ్ట్‌లు కొనాలని ఉంది. మిస్తే బాగుంటుంది?''


''ఏమిటీ అంటున్నావ్? ఏదో పొరబాటున విన్నట్లుగా మొహంల ఫీలింగ్ కన్పిస్తుండగా అడిగారు సుధాక .

అదే విషయం రిపీట్ చే ను. నావైపు నమ్మలేనట్లుగా చూసి అ నందిస్తున్నట్లు చెయ్యి నొక్కి వదిలారు. త ్వాత చెప్పారు ''అమ్మకు, నాన్నగార్కి షా ), అన్నయ్యకు బెడ్‌ల్యాంప్, వదినకు, సిరి హాండ్ బాగ్స్ తీసుకో. నాకు మాత్రం ఎ ్పుడూ ఇట్లాగే ఉండే గీత కావాలి'' నాలో కొత్త మనిషిని చూస్తున్నట్లుగా చూస్తూ అ ్నారు.

మేరేజ్ అయిన కొత్తల అట్లా హుషారుగా మాట్లాడేవారు. న నిర్లిప్తత నీ దృష్టిలో అహంకారం చూ తను కూడా కట్టె, కొట్టె, తెచ్చె అన్నట్లుగ మాట్లాడుతున్నారు. చాలాకాలం తరువా మళ్లీ తమాషాగా మాట్లా ారు. నాకు కూడా చాలా హాపీ అన్పించింది. '' గీత ఎప్పుడూ ఇట్లాగే ఉ డడానికి ప్రయత్నం చేస్తుంది'' అన్నాను.

ఆ రోజు సాయంకాలం ద్దరం షాపింగ్‌కి వెళ్ళి కావా ్సినవి కొన్నాం.

షాల్స్ అందుకుని మా అత్తగారు, మామగారు మన్నారో తెలుసా? ''మా మనసులో కోరిక నీకె ్లా తెల్సింధమ్మా గీతా. చలి ాలం వస్తుంది షాల్స్ తీసుకోవాలి అనుకున్నాం. ాలా బాగున్నాయమ్మా'' కటికి రెండుసార్లు అన్నారు. ఈసారి అది భజ కార్యక్రమం అనుకోలేదు. అట్లా బాగుంది అని ఎదుటివాళ్ళు కామెంట్ చేసి ప్పుడు అనుభవించే తృప్తి ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది కదా. మా బావ ారయితే చిన్నపిల్లాడిలా ఆ నందపడ్డారు. రాత్రి పూట ఏదో బుక్ చదువు ా పడుకోవడం ఆయన ు అలవాటు అన్న విషయం నాకు తెలియదు. సుధాకర్ చెబితే తెల్సింది. సిరి, సుమ కూడా బాగ్స్ బాగున్నాయని అంట అటూ ఇటూ తిప్పి తిప్పి చూస్తూ ఎన్ని జిప్స్ ఉన్నాయో అంటూ సం ోషపడిపోయారు. ఓహో. గిఫ్ట్‌లు ఇవ్వడంలో ు ఆనందం. అది అందుకుని ఎదుటివాళ్ళు సంతోషపడడంలో మనకి ఇంకా ఆనందం కలుగుతుంది అని అర్థం అయింది. దీపా, ఈ విషయంలో నీకు థ్యాంక్స్ అని చెబితే అది చాలా చిన్నపదంలా అన్పిస్తుంది. దీపా నీలాంటి ఫ్రెండ్స్ వ్రాయకపోతే నేను అట్లా మూర్ఖత్వంతో జీవిస్తూ అదే జీవితం అనుకునేదాన్ని.



ఈ వారంలో మా అడబడుచు సిరికి పెళ్లివాళ్ళు వస్తున్నారు. తరువాత విశేషాలతో నీకు లెటర్ వ్రాస్తాను. లిటిల్ రాస్కెల్‌కు ఆశీస్సులు. వాడి బర్త్‌డే ఎక్కడ చేస్తున్నారు? మన ఊళ్ళో అయితే నేనూ, సుధాకర్ వస్తాం. నీ వల్లే నాలో మార్పు వచ్చిందన్న విషయం తెలిసి సుధాకర్ నిన్ను చూడాలి అంటున్నారు. మీవారి బిజీ ఎట్లా ఉంటుంది? అడిగినట్లు చెప్పు. మా సిరి మేరేజ్ సెటిల్ అయితే కార్తీకమాసంలో మేరేజ్ ఉంటుంది. తప్పనిసరిగా రావాలి. నాకు అన్ని విషయాల్లోనూ నీ సలహా ఎప్పటికప్పుడు కావాలి. నువ్వు చెప్పినట్లుగానే నాలో నిజంగా మార్పు వచ్చింది అన్న నమ్మకం నాకు ఏర్పడినప్పుడే పిల్లల్ని కంటాను.

నీ
గీత ★

ఎస్.ఎస్. ప్రభ